# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 25 | మే | 2025 | పేజీలు: 3




## మూడు నెలల రేషన్ కోటా ఒకేసారి పంపిణీ

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**నిజామాబాద్ కలెక్టరేట్, మే 24 :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా వచ్చే మూడు మాసాలకు సంబంధించిన రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యం కోటాను రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డులు కలిగిన వారు ఒకేసారి పొందవచ్చని అన్నారు. ఈ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ..మిగతా 3లో

# ఆగని అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎలా?

అధికారుల నిర్లక్ష్యమా..?

చూసి చూడు నట్టు వ్యవహారిస్తున్న వైనం..?

పాత ఇల్లు తొలగింపుపై సెట్ బ్యాక్ వుసే లేదు..?

ఇందిరమ్మ గృహాలక పై స్పెషల్ ఫోకస్..?

స్పెషల్ పాలన అధికారులు ఎక్కడ..?

అక్రమ నిర్మాణాల గురించి ఊసే లేదు..?



**రామారెడ్డి, ప్రజా జ్యోతి (మే 24)** అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టంలో పలు మార్పులు చేపట్టింది. చట్ట సవరణలు చేసినప్పటికీ అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడడం లేదు.

### ఆగని అక్రమ నిర్మాణాలు...?

మండల పరిధిలో యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన పట్టించుకునే అధికారులు కరువు, చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న తీరు..?నిర్మాణదారులకు నాయకుల అండ దండలు.

### ఆదాయానికి గండి...?

అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం,చట్టంలో పలు మార్పులు చేపట్టింది. చట్ట సవరణలు చేసినప్పటికీ అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడడం లేదు. నిర్మాణదారులు స్థానిక నాయకుల సహకారంతో యథేచ్ఛగా నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాల కారణంగా ఇరుగుపొరుగు వారు నిత్యం ఇబ్బందులు పడాల్సి వస్తున్నది.ఇంటి నిర్మాణ అనుమతులకు లక్షల్లో..?చెల్లించాల్సిందే.సుమారు 200 గజాల స్థలంలో మూడు అంతస్తుల నిర్మాణం చేపడితే నిర్మాణ అనుమతులకు సుమారు రూ. 6 లక్షలు చెల్లించాల్సి వస్తుంది.? అద్దెలు కూడా రూ. 10వేల నుంచి రూ. పై ..మిగతా 2లో



# గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

### గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సిసిఎల్ఏ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 24.** గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ,మే 25న ఆదివారం నాడు ఉదయం 10 30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి



సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు . పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని,అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ మరియు వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. జిల్లాలో గ్రామ పాలన అధికారుల ఎంపిక కోసం నిర్వహించనున్న స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణకు స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. జిల్లాలో 401 మంది ఈ పరీక్ష రాయనున్నారని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, అనధికార వ్యక్తులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించకూడదని, అభ్యర్థులను నిశిత పరిశీలన చేసి పరీక్ష కేంద్రంలోకి పంపించాలని, ఎలెక్ట్రానిక్ పరికరాలు, గాడ్జెస్ లను అనుమతించకూడదని తెలిపారు. పరీక్ష కేంద్రంలో, టాయిలెట్స్ లను శుభపరచాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ, చీఫ్ సూపరింటెండెంట్ విశ్వ ప్రసాద్, పరిశీలకులు శంకర్, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, కలెక్టరేట్ పర్యవేక్షకురాలు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



## ఏఎస్సై రాములుకు ఎస్సైగా పదోన్నతి

### సన్మానించినన బీజేవైఎం మండల అధ్యక్షులు సుభాష్

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది మే 24** పెద్ద కొడప్గల్ పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రాములుకు ఎస్సైగా పదోన్నతి పొందారు. బీజేవైఎం మండల అధ్యక్షుడు సుభాష్ ఆధ్వర్యంలో వడ్లం గ్రామం తరపున సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వడ్లం గ్రామ బిజెపి యువ నాయకులు పాల్గొన్నారు

## మంజీరా వాగులో నీట మునిగి వ్యక్తి మృతి



**నాగిరెడ్డిపేట్, మే24(ప్రజాజ్యోతి):** మంజీరా వాగులో గేదెల కోసం వెళ్లి ప్రమాదవశాత్తు నీటమునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని చీనూర్ గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఏనుగండ్ల మొగులయ్య(47) తన యొక్క గేదెలను మంజీరా వాగు శివారులో శుక్రవారం మధ్యాహ్నం మేత మెపడానికి తీసుకువెళ్లాడని, ఆగేదెలు మేతకోసం కుర్తివాడ గ్రామ శివారులోకి వెళ్లగా గేదెలను ఇంటికి రప్పించడం కొరకు మంజీరా వాగును దాటే క్రమంలో లోతు తెలియక నీట మునిగాడని,బయటికి రాకపోవడంతో గమనించిన కుటుంభ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో శనివారం గ్రామస్థులైన రోని గోపాల్,మ్యాకల పౌలు రాజ్ లతో మంజీరావాగులో వెతకగా మొగులయ్య వాగులో శవమై తేలాడు,మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదులో పేర్కొన్నారు. భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.



## ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం

**రెంజల్, మే 24(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రం లోని కేజీబీవీ పాఠశాలలో మండల ప్రాథమిక పాఠశాల ల ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా రెంజల్ మండల విద్యా శాఖ అధికారి కట్ట ఆంజనేయులు ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ 5 రోజుల శిక్షణ శిబిరం లో నేర్చుకున్న విషయాలు విద్యాప్రమాణ ల కనుగుణంగా రోజు వారి తరగతి బోధనలో అమలు పరచి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కి తోడ్పాటు అందించాలని ,విద్యాసంవత్సరం ప్రారంభం అయినాక క్రమ తప్పకుండా ప్రతీ పాఠశాలను తనిఖీ చేయటం జరుగుతుందని కావున ప్రతీ ఉపాధ్యాయులు తమ బాధ్యతగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండల పీఆర్టీయు మండలధ్యక్షుడు సోమలింగం గౌడ్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,కిషోర్ కుమార్ ఎమ్మార్పీ లు నరేంద్ర శేఖర్, గంగాధర్, మయూరి, మరియు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆగని అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎలా?

**మొదటి పేజీ తరువాయి...**

మాటే ఉన్నాయి. ఇదేవిధంగా రెండంతస్తుల భవనం కు కుమారు 180 రూపాయల బిల్లులు చెల్లిస్తున్న వైనం. ఇలా ప్రభుత్వానికి గండి. పట్టి గుండా ఇంత నిర్లక్ష్యమా? ఫలితంగా ఈ ప్రాంతంలో ఇళ్లకు డిమాండ్ పెరిగింది. కొద్దిపాటి స్థలంలోనే ఎలాంటి అనుమతులు లేకుండా..?

### ఇందిరమ్మ గృహాల పేరిట ముగ్గులు..?

బహుళ అంతస్తుల నిర్మాణాలు,చేపడుతున్నారు.అనుమతుల జారీ ఇలా బహుళ అంతస్తులు కమర్షియల్ నిర్మాణాలకు జిపి అనుమతులు జారీ చేస్తుంది. కమర్షియల్ అనుమతులు, 12 వందల గజాలకు పైబడిన రెసిడెన్షియల్ భవనాల అనుమతులు జారీ చేస్తుంది. 50 గజాల నుంచి 12 వందల గజాల వరకు రెసిడెన్షియల్ ఇళ్ల నిర్మాణాలకు, అనుమతులు జారీ చేస్తుంది. స్థలాన్ని బట్టి అంతస్తులు జారీ చేస్తుంది. జారీ చేసిన అనుమతులకు సంబంధించిన రుసుంలో కొంత మొత్తాన్ని నెలల తరబడి పనులు ప్రారంభం. గతంలో ప్రభుత్వం అదనపు అంతస్తులను క్రమబద్ధీకరించిన సమయంలో ఆదాయం సమకూరేది. అదనపు అంతస్తులకు పెనాల్టీ వసూలు చేసేది. ప్రస్తుతం పెనాల్టీ, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పుణ్యమ చట్టంలో అనుమతుల కు అడ్డు లేకుండా ఇదే చెగా సెక్రెటరీ లు, స్పెషల్ పాలన అధికారులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. అదేవిధంగా పర్యవేక్షణ పూర్తిగా లోపించింది. ప్రశ్నించిన స్పందన లేని గ్రామ పంచాయతీల అధికారులు. అక్రమ కట్టడాలు, అక్రమ నిర్మాణాలు,తొలగించడంతో జిల్లావ్యాప్తంగా కొందరికి ఆమేరకు ఆదాయం మూడు పువ్వులు ఆరు కాయలు?

### అక్రమ నిర్మాణాలు అధికం..!

మండల పరిధిలో పరిధిలోని ఫేజ్ 2 కు 3 వరకు అక్రమ నిర్మాణాలు అధికంగా ఉన్నాయి.ఈ క్రమంలో ఎక్కువగా 200 గజాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రస్తుతం 40 గజాలలో కూడా ఇందిరమ్మ గృహాలకు ముగ్గుపోస్తూ కొన్ని ప్రాంతాలలో నిబంధన విధంగా అతిక్రమిస్తున్న వైనం. చూసి చూడరు పంచాయతీరాజ్, అదేవిధంగా నిబంధనల ప్రకారం మూడు అంతస్తుల వరకు నిర్మాణ అనుమతులను అధికారులు జారీ చేస్తారు. కొందరు రెండు, మూడు అంతస్తులకు నిర్మాణ అనుమతులు తీసుకుని పెంట హౌజ్ పేరిట అంతస్తులను నిర్మిస్తున్నారు. సెట్‌బ్యాక్ నిబంధనను అటకెక్కించి కొందరు కొత్తగా ఇల్లు కట్టుకునే లబ్ధిదారులు రోడ్డు వరకు నిర్మాణాలు చేపడుతున్నారు. కొందరు అక్రమ నిర్మాణదారులకు విమర్శలున్నాయి. అక్రమ నిర్మాణదారులకు.

### ప్రశ్నిస్తే వారితో సంప్రదింపులా..?

అధికారులతో సదరు నాయకుడు ల ప్రేమ భావం చర్చాంశనీయంగా మారింది. అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను ఏర్పాటు చేయడానికి ఏర్పాటు



చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు ఎన్‌ఫోర్స్ మెంట్ , ఆ గ్రామ పరిధిలో ఏ ఒక్క అక్రమ నిర్మాణాన్ని కూల్చిన దాఖలాలు లేవు..? ఎందుకంటే అవి మా దృష్టికి రాలేదు మేము నిబంధనల ప్రకారమే పనిచేస్తున్నాం.గ్రామపంచాయతీ సెక్రటరీ ల చేతివాటమేనా..?

### నిలదీసి అడుగుతే వారిపై కక్ష సాధింపులు.ఓ వ్యక్తి వివరణ కోరగా..!

### నోటీసులు జారీ చేస్తాం..!

అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేస్తాం. విచారణ చేపట్టి నిబంధనలు పాటించనట్టు తేలితే చర్యలు తీసుకుంటాం. అనడం మట్టికేనా లేక ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేనా..? గ్రామ పంచాయతీ సెక్రెటరీ పై, స్పెషల్ ఆఫీసర్ పై అనుమానాలు రేకిత్తడంతో పాటు ప్రజలలో సందిగ్ధం నెలకొంది. ఇకనైనా అధికారి యంత్రాంగం స్పందించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టాల్సిందిగా మేధావి వర్గం కోరుతోంది.

# ఒకే కుటుంబంలో విషాద గాధ

### ఐదు నెలల గర్భిణీ భార్యతో సహా భర్త మృతి





**కామారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి (బిచ్కుంద) మే 24.** ఐదు నెలల గర్భిణి భార్యతో సహా భర్త మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్లినట్లయితే మంగళి సంగ్రామ్ తండ్రి శంకర్ నివాసం బిచ్కుంద వాసి చిన్న కొడుకు అయినా మంగలి సునీల్ కు గత సంవత్సరం క్రితం పెద్దతడుగుర్ గ్రామానికి చెందిన జ్యోతి అనే అమ్మాయితో వివాహం జరగగా ఈనెల 14న జ్యోతికి శ్రీమంతం నిమిత్తం పుట్టింటి వద్ద వదిలి రావడం జరిగింది కాగా ఈనెల 23 వ తేదీన ఉదయం అందాజు 9 గంటల ప్రాంతంలో సునీల్ తన భార్యను పుట్టింటి నుండి బిచ్కుంద వైపు తీసుకొస్తుండగా పెద్ద మైసమ్మ గుడి వద్దకు రాగానే ప్రమాదవశాత్తు బైక్ పై నుండి క్రిందపడి జ్యోతి చనిపోగా ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టార్టం పూర్తిచేసుకుని బిచ్కుందకు తీసుకొచ్చినాక తన భార్య మృతితో తీవ్ర మనస్థాపానికి గురైన సునీల్ జీవితంపై విరక్తి చెంది బాత్రూమ్ లోకి వెళ్లి యాసిడ్ తాగి బయటకు వచ్చి వాంతులు చేసుకోగా అక్కడే ఉన్న బంధువులు అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేస్తుండగా నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రి నందు రాత్రి 11:30 గంటలకు మృతి చెందినడని ఫిర్యాదు రాగా ఇట్టి విషయమై కేసు నమోదు చేసి విచారణ చేపట్టనైనదని బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి తెలియజేశారు.



## విద్యుత్ షాక్‌తో మేక మృతి

**ఎల్లారెడ్డి మే 24 (ప్రజా జ్యోతి)** విద్యుత్ షాక్ తో మూగజీవి మృతి చెందిన సంఘటన ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మున్సిపల్ పరిధిలోని 5వ వార్డుకు చెందిన నాయికోటి కిష్టయ్య అనే రైతుకు చెందిన మేకపోతు ప్రమాదవస్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు కిష్టయ్య తెలిపారు. మేకపోతు విలువ సుమారు 30వేలు ఉంటుందని అంచనా వేశారు.



## బీర్కూర్ సొసైటీలో ఎరువుల పంపిణీ

**ప్రజా జోతి బీర్కూర్ మే24.** బీర్కూర్ సొసైటీ ఎరువుల గిడ్డంగిలో రైతులకు జీలుగ విత్తనాలు పంపిణీ. 50 శాతం రాయితీపై 30 కిలోల జిలుగా బస్తా ధర 2137. పట్టా పాస్ బుక్ పోస్తకం, ఆధార్ కార్డు, జిరాక్స్ పత్రాలు. బీర్కూర్ సొసైటీ లో సమర్పించి వితనాలు తీసుకొని వెళ్ళాలి అని ఏ.వో అన్నారు. ఇందులో ఏవో కార్తీక్, ఏ.ఏం.సీ వైస్ చైర్మన్ రాములు, విండో కార్యదర్శి విఠల్ పాల్గొన్నారు.

## గురుకుల పరీక్షలో మొదటి స్థానం సాధించిన నిజాంసాగర్ విద్యార్థి



**నిజాంసాగర్ మే 24 ప్రజా జ్యోతి** గురుకుల ప్రవేశ పరీక్షల్లో కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం గోర్గల్ గ్రామానికి చెందిన నిరంజన్ అనే విద్యార్థి 100/95 మార్కులతో తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానం సాధించాడు. మల్కాజ్గూరి ఫైన్ ఆర్ట్స్ గురుకుల విద్యాలయంలో 2025-26 సంవత్సరంలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష కోసం నిర్వహించిన ఫలితాల్లో 210 ఉత్తీర్ణత అయ్యారు. అందులో నిరంజన్ మొదటి స్థానం సాధించాడు. దీంతో ఉమ్మడి మండల విద్యాధికారులు తిరుపతి రెడ్డి, అమర్ సింగ్ విద్యార్థిని సన్మానించారు. గ్రామంలో పలువురు ఆ విద్యార్థిని ఎంతో అభినందించారు.



## ఉపాధ్యాయ వృత్తి నైపుణ్యశిక్షణ తరగతులు ముగింపు

### మండల విద్య అధికారి ప్రవీణ్ కుమార్

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది మే 24** ప్రాథమిక,ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులకు మే 20వ తేదీ మంగళవారం నుంచి ప్రారంభమైన మే 24 తేదీ శనివారంతో ఉపాధ్యాయుల శిక్షణ మండల స్థాయి వృతి న్యైపున శిక్షణ తరగతులు ముగిశాయి అని పెద్ద కొడపగల్ మండల విద్య అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఆనంతరం మండల విద్య అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... తెలుగు, ఇంగ్లీష్, గణితం,హిందీ పరిసరాల విజ్ఞాన అంశాలు ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తూ వారికి తరగతులు నిర్వహణలోనూ విద్యార్థుల సమస్యలు పరిష్కారంలోను మేలుకువలు బోధించడానికి ఈ శిక్షణ ఉపాధ్యాయులకు ఒక గొప్ప అవకాశం పిలుస్తుందని తెలిపారు.విద్యార్థులకు చదవడం రాయడం గణిత సమస్యలను అర్థం చేసుకొని నైపుణ్యాలను నేర్చుకోవడానికి దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా నాణ్యతను పెంపొందించాలన్నారు. ఉపాధ్యాయులు మూస పద్ధతిని విడాలని వినూత్న పద్ధతిలో బోధన చేయాలన్నారు. సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ సబ్జెక్టుల రిసోర్స్ పర్సన్లు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్మీ జవాన్‌కు సన్మానం

**ఎల్లారెడ్డి మే-4(ప్రజా జ్యోతి)** తమ కుటుంబ సభ్యులను, సన్నిహితులను వదిలి...దేశ రక్షణ కోసం అహర్నిశలు పనిచేసస్తూ.. సిక్కిం చైనా సరిహద్దుల్లో విజయవంతంగా ముగించుకొని స్వగ్రామానికి చేరుకున్న ఎల్లారెడ్డి మండలం సోమర్ పేట్ గ్రామానికి చెందిన భారత ఆర్మీ జవాన్ క్యాశ దేవేందర్ ని శనివారం స్థానికులతో కలిసి ఘనంగా సన్మానించారు. దేశ రక్షణ కోసం.. తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న ఇలాంటి దేశ సైనికులకు నా చేతుల మీదుగా చిన్న చిరు సత్కారం చేయడం.. ఎనలేని సంతోషాన్ని ఇచ్చింది.. ఇలాంటి దేశ సైనికులకు ఎప్పటికీ రుణపడి ఉంటామని.. భవిష్యత్తులో వారు ఇలాంటి సింధూర విజయాలు సాధించాలని.. పాకిస్తాన్ వంటి శత్రు దేశాలకు, భారత్ వైపు కన్నెత్తి చూసే ఉగ్ర మూకల భరతం పట్టాలని.. నా దేశం వైపు కన్నెత్తి చూస్తేనే వణికేలా చేసి, భారత త్రివిధ దళాల సత్తా చూపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ కోటా ఒకేసారి పంపిణీ

**మొదటి పేజీ తరువాయి...**

చేస్తున్నామని, చౌక ధరల దుకాణ డీలర్లు మూడు మసాల కోటాను దిగుమతి చేసుకుని వినియోగదారులకు సకాలంలో బియ్యం కోటా పంపిణీ చేయాలని సూచించారు. జూన్ 01 నుండి 30వ తేదీ లోపు పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. బియ్యం పంపిణీలో అవకతవకలు, అలసత్వానికి తావిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వానాకాలం సీజన్‌లో సంభవించే వర్షాలు, వరదలు, నిల్వ సమస్యలు తదితర ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రేషన్ దుకాణాలకు సకాలంలో బియ్యం నిల్వలు చేరుకునేలా, కార్డు హోల్డర్లకు వారి కోటా మేరకు ఏకకాలంలో మూడు నెలల పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు సరుకులు సక్రమంగా తరలించేలా, బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

# గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

## వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ వెల్లడి



**నిజామాబాద్ కలెక్టరేట్, మే 24:** గ్రామ పాలన అధికారుల రాత పరీక్షను ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఆదివారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు కొనసాగనున్న రాత పరీక్షకు జిల్లాలో 331 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని అన్నారు. గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష నిర్వహణ ఏర్పాట్ల విషయమై శనివారం హైదరాబాద్ నుండి సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.పీ.ఓ పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కమిషనర్ దృష్టికి తెచ్చారు. 331 మంది అభ్యర్థులు హాజరు కానున్న నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక్కో గదిలో 32 మంది అభ్యర్థుల చొప్పున మొత్తం 11 గదులలో పరీక్ష నిర్వహించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని అన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తుకు ఆదేశించామన్నారు. అదేవిధంగా ఏఎన్ఎం, ఆశా వర్కర్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, పరీక్ష సమయానికి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడిపేలా ఆర్టీసీ అధికారులకు సూచనలు చేశామన్నారు. నియమ నిబంధనలను తు.చ తప్పక పాటిస్తూ, ప్రశ్న పత్రాల బండిల్స్ తెరిచేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. పరీక్ష సామాగ్రిని సకాలంలో కేంద్రానికి చేరవేస్తూ, పరీక్ష ముగిసిన మీదట సీల్ చేసిన ఆన్సర్ షీట్ బండిళ్లను మూల్యాంకన కేంద్రానికి పంపించేలా తగిన ఏర్పాట్లు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, సరిపడా ఫర్నిచర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా ఇన్విజిలేటర్ లతో పాటు ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించామని అన్నారు. నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఆలస్యంగా వచ్చే వారిని లోనికి అనుమతించబోమని అభ్యర్థులకు ఇప్పటికే సూచించామని తెలిపారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, ఎలాంటి లోటుపాట్లకు, గందరగోళానికి తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా రాత పరీక్ష నిర్వహించాలని సూచించారు. దివ్యాంగ అభ్యర్థులు పరీక్ష రాసేందుకు సహకరించే స్క్రైబ్ లు పదవ తరగతి లోపు విద్యార్హత కలిగి ఉండాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జీ.జీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్ మోహన్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, తహసిల్దార్ బాలరాజు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమం

**రామారెడ్డి మే 24 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ రామారెడ్డి లో ఉపాధ్యాయులకు శనివారం శిక్షణ ముగింపు కార్యక్రమంనిర్వహించారు.ఎంఇఓ ఆనంద్ రావు మాట్లాడుతూ...! ఉపాధ్యాయులు ఆధునిక బోధన విధానాలను అనుసరించి పాఠాలను బోధించలని సుచించారు. సృజనాతకతను ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు తయారు చేసిన అభ్యసన సామాగ్రిని పరిశీలించారు.కార్యక్రమంలో ఎమ్మార్పీలు రాజు ఎల్లయ్య, నాగరాజు, కృష్ణ, ప్రసాద్, శ్రీనివాస్, శివకృష్ణ, తేజస్కర్, ప్రశాంత్, సీఆర్పీలు మహమూద్ , యుగంధర్, సురేఖ, ఐఈఆర్పి లు రమేష్ సృజన, ఎంఐఎస్ అజీమ్, మౌనిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## అనుమతి లేని పాఠశాలలపై క్రిమినల్ చర్యలు డి ఈ ఓ రాజు

**బాన్సువాడ ప్రజా జ్యోతి మే 24.** బాన్సువాడ పట్టణంలో అనుమతులు లేకుండా ప్రారంభిస్తున్న కొత్త పాఠశాలలపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాధికారి రాజు తెలిపారు శనివారం ఆయన బాన్సువాడ మండలంలో నీ బొర్లం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కొనసాగిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను పరిశీలించారు అనంతరం ఆయన ప్రైవేట్ విద్యాసంస్థల అనుమతుల విషయంపై మాట్లాడారు 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించి అనుమతుల దరఖాస్తు గడువు పూర్తి అయ్యింది అని స్పష్టం చేశారు బాన్సువాడ పట్టణంలో శ్రీ చైతన్య టెక్ నో స్కూల్ ,ఆర్ బార్ హైట్స్ , మదీనా పబ్లిక్ స్కూల్, వంటి పాఠశాలలకు ఎలాంటి అనుమతులు లేవని తేల్చి చెప్పారు అనుమతి లేని పాఠశాలలు అడ్మిషన్ లు చేపట్టిన ప్రచారం చేసిన క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు విద్యార్థుల తల్లి దండ్రులు ఎలాంటి అనుమతులు లేని పాఠశాలల్లో పిల్లలను చేర్పించి మోసపోవద్దని సూచించారు.



## పాత నిందితుడిని పట్టుకున్న దేవునిపల్లి పోలీసులు

### అభినందించిన ఎస్పీ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 24.** కామారెడ్డి లోని దేవునిపల్లి పోలీసులు గత రెండు సంవత్సరాల నుండి పోలీసులకు దొరకక తప్పించుకు తిరుగుతున్న నిందితున్ని దేవునిపల్లి పోలీసులు పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. 2023 సం.లో హర్షద్ అలీ అనే వ్యక్తి ఢిల్లీ నుండి బెంగళూరుకు బాస్మతి రైస్ ను లారీలో తీసుకవేళ్తూ, మార్గమధ్యలో ఆ రైస్‌ను సుమారు రూ. 3.5 లక్షల విలువకు విక్రయించి, ఖాళీ లారీని దేవునిపల్లి పీఎస్ పరిధిలోని పొందుర్తి వద్ద వదిలిపెట్టి పరారయ్యాడు. ఈ విషయంపై దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. నిందితుడు గత రెండు సంవత్సరాలుగా తప్పించుక తిరుగుతున్నాడు. అతనిని పట్టుకోవడానికి ప్రత్యేకంగా ఏర్పాటైన పోలీసు బృందం ఏఎస్ఐ నర్సింగరావు, హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డి, కానిస్టేబుల్ రవికుమార్, పోలీస్ కానిస్టేబుల్ రవికిరణ్ లు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లి, నిందితుడిని గుర్తించి, పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ కేసులో నిందితుడిని పట్టుకోవడంలో చూపిన చాకచక్యం, నిబద్ధతకు గుర్తింపుగా ఏఎస్ఐ నర్సింగరావు, హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డి, కానిస్టేబుల్ రవికుమార్ లను ప్రత్యేకంగా అభినందించడం జరిగిందన్నారు.

## ఘనంగా భవాని మాత, శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ వార్షికోత్సవం



**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది మే 24** పెద్ద కొడపగల్ మండలములోని బేగంపూర్ తాండలో శ్రీ భవాని మాత, శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ మందిర వార్షికోత్సవంలో పౌరదేవి పిఠాధిపతి బాబుసింగ్ మహారాజ్.. బోగ్ బండర్ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... బంజారా సమాజం యొక్క ఉనికిని గురించి ప్రజలకు తెలియజేశారు.మహారాజ్ తెలిపిన భక్తి మార్గంలో నడవాలని సూచించారు.అనంతరం ఆలయ వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో తండా పెద్దలు, ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.